## టీఆర్ఎస్ పాలనలోనే ముస్లింల అభివృద్ధి

### ఉప ముఖ్యమంత్రి మహమూద్ అలీ



చేవెళ్లలో మైనార్టీల సమావేశంలో మాట్లాడుతున్న డిప్యూటీ సీఎం మహమూద్‌అలీ. వేదికపై మంత్రి మహేందర్‌రెడ్డి, అభ్యర్థి కాలె యాదయ్య

**షాబాద్, నమస్తే తెలంగాణ:** టీఆర్ఎస్ పాలనలోనే ముస్లింలు అన్నిరంగాల్లో అభివృద్ధి చెందారని ఉప ముఖ్యమంత్రి మహమూద్‌అలీ అన్నారు. శనివారం రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ మండలకేంద్రంలో రవాణాశాఖ మంత్రి పట్నం మహేందర్‌రెడ్డితో కలిసి టీఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు. అనంతరం చేవెళ్ల కేజీఆర్ గార్డెన్‌లో టీఆర్ఎస్ అభ్యర్థి కాలె యాదయ్యకు మద్దతుగా ఏర్పాటుచేసిన మైనార్టీల సభలో మాట్లాడుతూ.. 70 ఏండ్ల కాంగ్రెస్ పాలనలో మైనార్టీలను ఓటు బ్యాంకుగానే వాడుకున్నట్టు మండిపడ్డారు. మళ్లీ రాష్ట్రంలో టీఆర్ఎస్ అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తంచేశారు. మంత్రి మహేందర్‌రెడ్డి మాట్లాడుతూ.. పథకాల లబ్ధిదారులు స్వచ్ఛందంగా టీఆర్ఎస్‌కు అండగా నిలుస్తామని ముందుకొస్తున్నారని చెప్పారు. కార్యక్రమంలో టీఆర్ఎస్ అభ్యర్థి కాలె యాదయ్య, మైనార్టీ సెల్ నాయకులు

## కూటమికి సిద్ధాంతం లేదు: మంత్రి హరీశ్‌రావు



సిద్దిపేటలో ట్రస్మా సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి హరీశ్‌రావు

**సిద్దిపేట ప్రతినిధి, నమస్తే తెలంగాణ:** మహాకూటమికి రాద్ధాంతం తప్పా సిద్ధాంతం లేదని భారీ నీటిపారుదలశాఖ మంత్రి తన్నీరు హరీశ్‌రావు ధ్వజమెత్తారు. అధికారం, కుర్చీ కోసం ఒకటవుతున్న కాంగ్రెస్, టీడీపీలపై మండిపడ్డారు. ప్రజల భవిష్యత్తు ముఖ్యమా మీ రాజకీయ ప్రయోజనాలు ముఖ్యమా అని కూటమి నాయకులను ప్రశ్నించారు. సిద్దిపేట జిల్లాకేంద్రంలో శనివారం ప్రైవేటు పాఠశాలలు(ట్రస్మా), వాయిద్య కళాకారుల ఆధ్వర్యంలో నిర్వహించిన ఆశీర్వాద సభల్లో పాల్గొన్న మంత్రి హరీశ్‌రావు మాట్లాడుతూ.. 'కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా పుట్టిన టీడీపీ నాయకులు ఢిల్లీకి గులాం అవుతున్నారు. సీపీఐ రాష్ట్ర కార్యదర్శి చాడకే టికెట్ రాకపోతే ఆ కూటమి ఎందుకు? కోదండరామ్ పోయి చంద్రబాబు, రాహుల్‌గాంధీ వద్ద పొర్లుదండాలు పెడుతున్నారు. ఈ జాతీయ పార్టీలు తెలంగాణ హక్కులను కాపాడలేవు' అని పేర్కొన్నారు. ఆసియాలోనే అతిపెద్ద ప్రాజెక్టు కాళేశ్వరం పనులు 90 శాతం పూర్తయ్యాయని, ప్రాజెక్టు పూర్తయితే కరువు అనే పదం తెలంగాణ డిక్షనరీలో ఉండదని చెప్పారు. రాష్ట్ర ప్రయోజనాలు కాపాడాలంటే సీఎం కేసీఆర్ పదేండ్లు ముఖ్యమంత్రిగా ఉండాలన్నారు. రాష్ట్రం విడిపోయినా కృష్ణా, గోదావరి జలాల నీళ్ల పంపకాలు జరుగలేదని, ఆస్తుల విభజన వంటివి పెండింగ్‌లోనే ఉన్నాయని, రేపు కూటమి అధికారంలోకి వస్తే మనకొచ్చే వాటా దక్కదని, తెలంగాణలో మళ్లీ సంక్షోభం నెలకొంటుందని పేర్కొన్నారు. కృష్ణా, గోదావరి జలాల్లో న్యాయమైన వాటా దక్కించుకోవడం ముఖ్యమంత్రి కేసీఆర్‌కే సాధ్యమని, అందుకే టీఆర్ఎస్‌ను మళ్లీ ఆశీర్వదించాలని మంత్రి హరీశ్‌రావు



హుజూరాబాద్ పట్టణంలోని మధువనిగార్డెన్‌లో మంత్రి ఈటలకు రూ.5వేల విరాళం అందజేస్తున్న ఇప్పల్‌నర్సింగాపూర్ మాజీ సర్పంచ్ మోహన్‌రెడ్డి

## అందరి చూపు గులాబీ వైపే: మంత్రి ఈటల

**హుజూరాబాద్, నమస్తే తెలంగాణ:** రాష్ట్రంలో అందరి చూపు గులాబీ జెండా వైపే ఉన్నదని హుజూరాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి, మంత్రి ఈటల రాజేందర్ అన్నారు. టీఆర్ఎస్‌పై ఉన్న నమ్మకంతోనే ఇతర పార్టీల నుంచి భారీగా వలసలు వస్తున్నారని చెప్పారు. శనివారం కరీంనగర్ జిల్లా హుజూరాబాద్ పట్టణ శివారులోని మధువనిగార్డెన్‌లో ఇప్పల్‌నర్సింగాపూర్ గ్రామస్థులు, జమ్మికుంటలో ఆర్యవైశ్యులు నిర్వహించిన ఆశీర్వాద సభల్లో ఆయన మాట్లాడుతూ.. నాలుగున్నరేండ్లలో ఎవరూ ఊహించనివిధంగా అభివృద్ధి జరిగిందన్నారు. గతంతో పోల్చుకుంటే అభివృద్ధి విషయంలో నక్కకు నాగలోకానికి ఉన్న తేడా కనిపిస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా ఈటల రాజేందర్‌కు నామినేషన్ ఫీజు కోసం గ్రామ మాజీ సర్పంచ్ గూడూరి మోహన్‌రెడ్డి రూ.5 వేల విరాళాన్ని అందజేశారు.

# మళ్లీ ఆశీర్వదించండి



సూర్యాపేటలో కుమ్మరి సంఘం ఆత్మీయ సమ్మేళనంలో మాట్లాడుతున్న మంత్రి జగదీశ్‌రెడ్డి

## అది మోసగాళ్ల కూటమి: మంత్రి జగదీశ్‌రెడ్డి

**సూర్యాపేట ప్రతినిధి, నమస్తే తెలంగాణ/సూర్యాపేటటౌన్:** ఉమ్మడి పాలనలో వెనుకబడ్డ రాష్ట్రాన్ని.. ముఖ్యమంత్రి కేసీఆర్ కేవలం నాలుగేండ్లలోనే కనీవినీ ఎరుగని రీతిలో అభివృద్ధి చేశారని విద్యుత్ శాఖ మంత్రి జగదీశ్‌రెడ్డి అన్నారు. దీన్ని చూసి తట్టుకోలేక విపక్ష నాయకులు అసత్య ఆరోపణలతో దిగజారుడు రాజకీయాలు చేస్తున్నారన్నారు. అది మహాకూటమి కాదని 60 ఏండ్లు తెలంగాణ ప్రజలను ఆగంచేసిన దొంగలంతా ఒక్కటై వస్తున్న మోసగాళ్ల కూటమని మండిపడ్డారు. శనివారం సూర్యాపేట జిల్లాకేంద్రంలోని పలు వార్డులతోపాటు పలు కులసంఘాల ఆత్మీయ, ఆశీర్వాద సమావేశాల్లో, అనంతరం మీడియాతో ఆయన మాట్లాడారు. ఉమ్మడి పాలనలో ప్రగతిని పట్టించుకోని అభివృద్ధిహీనుల నోట నేడు నీతి మాటలురావడం సిగ్గుచేటన్నారు. దేశంలోనే తలసరి విద్యుత్ వినియోగంలో రాష్ట్రం ప్రథమస్థానంలో ఉన్నదని సెంట్రల్ ఎలక్ట్రిసిటీ అథారిటీ ప్రకటించడం సంతోషకరమైన విషయమని పేర్కొన్నారు. ఎన్ని అడ్డంకులు ఎదురైనా ఉమ్మడి నల్లగొండ జిల్లాకు వెలుగులు పంచడంతోపాటు వేలాదిమంది నిరుద్యోగులకు ఉపాధి కల్పించే యాదాద్రి థర్మల్ విద్యుత్ ప్లాంట్‌ను నిర్మించి తీరుతామని మంత్రి స్పష్టంచేశారు. సమావేశాల్లో రాజ్యసభ సభ్యుడు బడుగుల లింగయ్యయాదవ్, టీఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సోమ భరత్‌కుమార్, టీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



వరంగల్ అర్బన్ జిల్లా భీమదేవరపల్లి మండలం రంగయ్యపల్లి గ్రామంలో హుస్నాబాద్ అభ్యర్థి సతీశ్‌కుమార్‌కు మద్దతుగా టీఆర్ఎస్ శ్రేణుల ర్యాలీ

## టీఆర్ఎస్ ప్రచారంలో మంత్రుల పిలుపు

### ఇంటింటి ప్రచారంలో దూసుకుపోతున్న టీఆర్ఎస్ అభ్యర్థులు
### స్వచ్ఛందంగా మద్దతు తెలుపుతున్న గ్రామాలు
### గులాబీ పార్టీలోకి కొనసాగుతున్న చేరికలు

**శంఖారావం 2018**

**నమస్తే తెలంగాణ నెట్‌వర్క్:** టీఆర్ఎస్ ఇంటింటి ప్రచారాలతో పల్లెలు హోరెత్తుతున్నాయి. ఊరూరా ప్రజలు అభ్యర్థులకు బ్రహ్మరథం పడుతున్నారు. మరోసారి సీఎం కేసీఆర్‌ను గెలిపిస్తామని పలు సంఘాలు, గ్రామాల వారు స్వచ్ఛందంగా మద్దతు తెలుపుతున్నారు. మరోవైపు గులాబీ పార్టీలోకి చేరికలు కొనసాగుతూనే ఉన్నాయి. రాష్ట్రాన్ని అభివృద్ధి చేశామని, మరోసారి టీఆర్ఎస్‌ను ఆశీర్వదించాలని మంత్రులు హరీశ్‌రావు, ఈటల, జూపల్లి, లక్ష్మారెడ్డి తదితరులు శనివారం పిలుపునిచ్చారు. వనపర్తి జిల్లా పాన్‌గల్ మండలకేంద్రంలో నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో పంచాయతీరాజ్‌శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ప్రతిపక్షాల కుట్రలను ఎప్పటికప్పుడు తిప్పికొట్టాలని కోరారు. మంత్రి ఈటల రాజేందర్ కరీంనగర్ జిల్లాలోని జమ్మికుంటలో ఆర్యవైశ్యులు, హుజూరాబాద్ మండలం ఇప్పలనర్సింగాపూర్‌లో ఆశీర్వాద సభలు నిర్వహించారు. వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి లక్ష్మారెడ్డి మహబూబ్‌నగర్ జిల్లా బాదేపల్లి పట్టణంలో నిర్వహించిన నియోజకవర్గస్థాయి దివ్యాంగుల సమావేశంలో మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ పాలనలో దివ్యాంగుల సంక్షేమానికి పెద్దపీట వేశారని తెలిపారు. మంత్రి జోగురామన్న ఆదిలాబాద్ పట్టణంలో, నిర్మల్ అభ్యర్థి, మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి ఎంపీ నగేశ్‌తో కలిసి నిర్మల్ జిల్లా లక్ష్మణచాంద మండలంలో ప్రచారం నిర్వహించారు. కామారెడ్డి జిల్లా బీర్కూర్ మండలంలోని తెలంగాణ తిరుమల దేవస్థానంలో మంత్రి పోచారం శ్రీనివాసరెడ్డి దంపతులు ఎన్నికల ప్రచార వాహనాన్ని ప్రారంభించారు. వికారాబాద్ జిల్లా కొడంగల్ నియోజకవర్గం దౌల్తాబాద్‌లో నిర్వహించిన గొల్ల కురుమల సమావేశంలో టీఆర్ఎస్ అభ్యర్థి పట్నం నరేందర్‌రెడ్డితో కలిసి పాల్గొన్న మంత్రి మహేందర్‌రెడ్డి.. టీడీపీతో పొత్తు పెట్టుకున్న కాంగ్రెస్‌కు ప్రజలు బుద్ధి చెప్పనున్నారని అన్నారు. ఎల్బీనగర్ టీఆర్ఎస్ అభ్యర్థి ముద్దగౌని రామ్మోహన్‌గౌడ్, రెండు వేలమంది పార్టీశ్రేణులతో కలిసి మల్కాజ్‌గిరి ఎంపీ మల్లారెడ్డి హయత్‌నగర్ నుంచి ప్రజా ఆశీర్వాద యాత్రను నిర్వహించారు. ఎంపీ, చెన్నూర్ అభ్యర్థి బాల్కసుమన్ మంచిర్యాల జిల్లా మందమర్రిలో నిర్వహించిన మహిళా సదస్సులో పాల్గొన్నారు. నల్లగొండ టీఆర్ఎస్ అభ్యర్థి కంచర్ల భూపాల్‌రెడ్డి జిల్లాకేంద్రంలో, నకిరేకల్, చిట్యాల మండలకేంద్రాల్లో మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం, కొండమల్లేపల్లి మండలంలో మాజీ ఎమ్మెల్యే రవీంద్రకుమార్, చండూర్‌లో అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి ప్రచారం చేశారు. వైరా టీఆర్ఎస్ అభ్యర్థి బానోత్ మదన్‌లాల్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలూరుపాడు మండలకేంద్రంలోని పత్తి మార్కెట్‌లో కార్మికులతో కలిసి బస్తాలు మోసి ప్రచారం చేశారు. టేకులపల్లి మండలంలో ఇల్లెందు అభ్యర్థి కోరం కనకయ్య, కామారెడ్డి జిల్లా జుక్కల్ అభ్యర్థి హన్మంత్ షిండే బిచ్కుంద మండలంలో,ఖమ్మం టీఆర్ఎస్ అభ్యర్థి పువ్వాడ అజయ్‌కుమార్ ఖమ్మం నగరంలో, సత్తుపల్లి అభ్యర్థి పిడమర్తి రవి సత్తుపల్లి పట్టణంలో, విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ కొండబాల కోటేశ్వరరావుతో కలిసి మధిర అభ్యర్థి లింగాల కమల్‌రాజు మధిర మండలంలో ప్రచారం నిర్వహించారు.

**మహబూబ్‌నగర్ జిల్లాలో..:** మహబూబ్‌నగర్ జిల్లాకేంద్రంలో టీఆర్ఎస్ అభ్యర్థి డాక్టర్ శ్రీనివాస్‌గౌడ్, ధన్వాడ మండలంలో నారాయణపేట అభ్యర్థి రాజేందర్‌రెడ్డి, చిన్నచింతకుంట మండలంలో దేవరకద్ర అభ్యర్థి ఆల వెంకటేశ్వర్‌రెడ్డి, అచ్చంపేట పట్టణంలో అచ్చంపేట టీఆర్ఎస్ అభ్యర్థి గువ్వల బాలరాజు, కల్వకుర్తి అభ్యర్థి జైపాల్‌యాదవ్ నాగర్‌కర్నూల్ జిల్లా వెల్దండ మండలంలో ప్రచారం చేశారు. వనపర్తి జిల్లా పెద్దమందడి మండలంలోని అమ్మపల్లి రైతులు చందాలు వేసుకొని వనపర్తి టీఆర్ఎస్ అభ్యర్థి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డికి ఎన్నికల ఖర్చుల కోసం రూ.30 వేలు అందజేశారు. వరంగల్ రూరల్ జిల్లా ఆత్మకూరు మండలంలో పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి, వరంగల్ అర్బన్ జిల్లా భీమదేవరపల్లి మండలంలో హుస్నాబాద్ నియోజకవర్గ టీఆర్ఎస్ అభ్యర్థి వొడితల సతీశ్‌కుమార్ ప్రచారం చేశారు. కరీంనగర్ అభ్యర్థి గంగుల కమలాకర్‌కు మద్దతుగా 27వ డివిజన్‌లో మహిళలు రజకులు ఆశీర్వాద సభలు నిర్వహించారు. ఈ సందర్భంగా రజక మహిళలు గంగులకు ఎన్నికల ఖర్చు కోసం రూ.5 వేల నగదు అందజేశారు. మానకొండూర్ అభ్యర్థి రసమయి బాలకిషన్ తిమ్మాపూర్ మండలంలో ప్రచారం చేయగా, గన్నేరువరం మండలంలో టీఆర్ఎస్ విద్యార్థి, యువజన నాయకులు రసమయికి మద్దతుగా ప్రచారం నిర్వహించారు. సిద్దిపేట జిల్లా దౌల్తాబాద్ మండలం శేర్‌పల్లిబందారం గ్రామానికి చెందిన అనసూయ అనే వృద్ధురాలు తన నెల పింఛన్ డబ్బును నామినేషన్ల ఖర్చు కోసం దుబ్బాక టీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి సోలిపేట రామలింగారెడ్డికి విరాళంగా అందజేసింది. పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి ఎర్రబెల్లి దయాకర్‌రావు నారబోయినగూడెం తదితర గ్రామాల్లో, స్టేషన్‌ఘన్‌పూర్ అభ్యర్థి తాటికొండ రాజయ్య రఘునాథపల్లి మండలంలో ప్రచారం చేశారు.

**ఈటలకే మా మద్దతు..**

**కమలాపూర్:** అభివృద్ధి పనులు చేయించిన మంత్రి ఈటల రాజేందర్‌కు ఓట్లేసి భారీ



నిర్మల్ జిల్లా లక్ష్మణచాంద మండలం వడ్యాల్ లో టీకొట్టులో చాయ్ పోస్తున్న మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి



కొడంగల్ నియోజకవర్గంలోని దౌల్తాబాద్‌లో మంత్రి మహేందర్‌రెడ్డికి గొర్రెపిల్లను బహూకరిస్తున్న గొల్ల కురుమ యాదవులు



ఆదిలాబాద్ పట్టణంలోని వృద్ధురాలితో మాట్లాడుతున్న మంత్రి జోగు రామన్న



బాదేపల్లిలో దివ్యాంగుల సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి లక్ష్మారెడ్డి



వనపర్తి జిల్లా పెద్దమందడి మండలంలోని జగత్‌పల్లి గ్రామంలో ఓటేయాలని మహిళలను కోరుతున్న వనపర్తి టీఆర్ఎస్ అభ్యర్థి నిరంజన్‌రెడ్డి



హయత్‌నగర్ డివిజన్‌లో జరిగిన టీఆర్ఎస్ ప్రజా ఆశీర్వాద యాత్రలో మాట్లాడుతున్న మల్కాజ్‌గిరి ఎంపీ మల్లారెడ్డి. చిత్రంలో ఎల్బీనగర్ అభ్యర్థి ముద్దగౌని రామ్మోహన్‌గౌడ్



పాలమూరు జిల్లా కేంద్రంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా బీడీలు చుట్టి మహిళను ఓటు అడుగుతున్న టీఆర్ఎస్ అభ్యర్థి శ్రీనివాస్‌గౌడ్



నల్లగొండ జిల్లా నకిరేకల్ ఎమ్మెల్యే అభ్యర్థి వేముల వీరేశానికి తిలకం దిద్దుతున్న మహిళ

## మహాకూటమిపై ప్రజలకు విశ్వాసం లేదు

### సీపీఐ, టీజేఎఫ్ కలిసిరావాలి
### బీఎల్‌ఎఫ్ రాష్ట్ర కన్వీనర్ తమ్మినేని వీరభద్రం



తమ్మినేని వీరభద్రం

**కాజీపేట,(వరంగల్ అర్బన్):** మహాకూటమి ఓ మోసకారి కూటమి అంటూ బహుజన లెఫ్ట్ ఫ్రంట్ రాష్ట్ర కన్వీనర్, సీపీఎం రాష్ట్రకార్యదర్శి తమ్మినేని వీరభద్రం పేర్కొన్నారు. విధివిధానాలు లేకుండా రాష్ట్ర ప్రజలను మోసగిస్తున్నదని మండిపడ్డారు. శనివారం వరంగల్ అర్బన్ జిల్లా కాజీపేటలోని ఫ్యారడైజ్ ఫంక్షన్‌హాలులో ఏర్పాటుచేసిన సమావేశంలో మాట్లాడుతూ, మహాకూటమిపై ప్రజలకు విశ్వాసంలేదన్నారు. ప్రధాని నరేంద్రమోదీ విధానాలతోనే దేశం ఆర్థికంగా నష్టపోయిందన్నారు. ఆంధ్రప్రదేశ్ సీఎం చంద్రబాబు ఇన్నాళ్లు మోదీకి అనుకూలంగా వ్యవహరించి.. ఇప్పుడు రాహుల్‌గాంధీతోకలువడం ఆయన అవకాశవాదానికి నిదర్శనమన్నారు. టీజేఎస్, సీపీఐలు బీఎల్‌ఎఫ్‌తో కలవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నాయకులు సాయిని నరేందర్, సారంపెట్టి వాసుదేవరెడ్డి, మాలీ బాబురావు, రాజిరెడ్డి, శివాజీ, ప్రభాకర్‌రెడ్డి, చుక్కయ్య, ఉప్పలయ్య తదితరులు పాల్గొన్నారు.

## అనుమతి లేకుండా ముద్రించిన కరపత్రాలు సీజ్

### సీపీఎం అభ్యర్థి జూలకంటి రంగారెడ్డి పేరిట ప్రచురితం

**మలక్‌పేట:** రిటర్నింగ్ అధికారి అనుమతి, ప్రింటింగ్‌ప్రెస్ అడ్రస్‌లేకుండా మిర్యాలగూడ సీపీఎం అభ్యర్థి జూలకంటి రంగారెడ్డి పేరుతో ముద్రించిన 50 వేల కరపత్రాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. జూలకంటి రంగారెడ్డి సమీప బంధువు సుందర్ శుక్రవారం అర్ధరాత్రి మలక్‌పేటలోని ఆస్మాన్‌ఘడ్‌నుంచి కారులో మిర్యాలగూడకు తరలిస్తుండగా, పోలీసులు కరపత్రాలను స్వాధీనపరుచుకొని సీజ్‌చేసి సుందర్‌పై కేసునమోదు చేశారు.

## గులాబీ పార్టీలో భారీగా చేరికలు

**నమస్తే తెలంగాణ నెట్‌వర్క్:** గులాబీ పార్టీలోకి వలసలు రోజురోజుకూ పెరుగుతున్నాయి. శనివారం కూడా కాంగ్రెస్, టీడీపీ, ఇతర పార్టీల నాయకులతోపాటు యువకులు, కుల సంఘాల వారు పెద్ద ఎత్తున చేరారు. నిజామాబాద్ జిల్లా వర్నిలోని సీసీడీలో పలువురు కాంగ్రెస్ నాయకులు మంత్రి పోచారం శ్రీనివాసరెడ్డి సమక్షంలో, మహబూబ్‌నగర్ జిల్లా నవాబ్‌పేట, మిడ్జిల్ మండలాల్లో 45 మంది, బాదేపల్లికి చెందిన పలువురు మంత్రి లక్ష్మారెడ్డి సమక్షంలో, వికారాబాద్ జిల్లా దౌల్తాబాద్‌లో 100 మంది గొల్ల కుర్మలు, బాలంపేటలో 200మంది మంత్రి పట్నం మహేందర్‌రెడ్డి సమక్షంలో టీఆర్ఎస్‌లో చేరారు.

**నల్లగొండలో..:** నల్లగొండ జిల్లా దేవరకొండలో 50మంది మహిళలు అభ్యర్థి రవీంద్రకుమార్ సమక్షంలో, నకిరేకల్ మండలం చందుపట్లకు చెందిన 50మంది బీజేపీ కార్యకర్తలు అభ్యర్థి వేముల వీరేశం సమక్షంలో, నాగార్జునసాగర్ తిరుమలగిరి సాగర్ మండలం గుడుమడ్కకు చెందిన 120 కాంగ్రెస్ కుటుంబాల వారు మాజీ ఎమ్మెల్యే రామ్మూర్తి యాదవ్, రాష్ట్ర నాయకుడు ఎంసీ కోటిరెడ్డి సమక్షంలో, దామరచర్ల మండలం బాండావత్ తండాకు చెందిన 100మంది మిర్యాలగూడ అభ్యర్థి నలమోతు భాస్కర్‌రావు సమక్షంలో, సూర్యాపేట జిల్లా నూతనకల్‌లో 35 మంది తుంగతుర్తి అభ్యర్థి గాదరి కిశోర్ సమక్షంలో టీఆర్ఎస్‌లో చేరారు. నిజామాబాద్ రూరల్ సెగ్మెంట్‌లోని వపలు కులసంఘాల వారు పెద్ద ఎత్తున అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్ సమక్షంలో, ఆర్మూర్ మండలం పెర్కిట్‌కు చెందిన మైనార్టీ నాయకులు అభ్యర్థి జీవన్‌రెడ్డి సమక్షంలో, భీమ్‌గల్ మండలంలో 200 మంది ముస్లింలు బాల్కొండ టీఆర్ఎస్ అభ్యర్థి వేముల ప్రశాంత్‌రెడ్డి సమక్షంలో, కామారెడ్డి మండలంలో యాదవ సంఘం ప్రతినిధులు అభ్యర్థి గంప గోవర్ధన్ సమక్షంలో, నిర్మల్ జిల్లా ఖానాపూర్‌లో వందమంది అభ్యర్థి రేఖానాయక్ సమక్షంలో గులాబీ గూటికి చేరారు.

**వరంగల్‌లో..:** వరంగల్ రూరల్ జిల్లా నర్సంపేట సెగ్మెంట్‌లో 70 మందికిపైగా అభ్యర్థి పెద్ది సుదర్శన్‌రెడ్డి సమక్షంలో, జనగామ జిల్లా పాలకుర్తి సెగ్మెంట్‌లోని పలు గ్రామాలకు చెందిన కాంగ్రెస్ కార్యకర్తలు వందమంది అభ్యర్థి ఎర్రబెల్లి దయాకర్‌రావు సమక్షంలో, రఘునాథపల్లి మండలంలో 50మంది కాంగ్రెస్, టీడీపీ కార్యకర్తలు స్టేషన్‌ఘన్‌పూర్ అభ్యర్థి తాటికొండ రాజయ్య సమక్షంలో టీఆర్ఎస్ చేరారు. మహబూబ్‌నగర్ జిల్లా మక్తల్ సెగ్మెంట్‌లో 150 మంది అభ్యర్థి చిట్టెం రామ్మోహన్‌రెడ్డి సమక్షంలో, వనపర్తి జిల్లా రేవల్లికి చెందిన కాంగ్రెస్ నాయకులు అభ్యర్థి నిరంజన్‌రెడ్డి సమక్షంలో, నాగర్‌కర్నూల్ జిల్లా అచ్చంపేటలో 20 మంది, వంగూరు మండలంలో 30 మంది కాంగ్రెస్ నాయకులు అభ్యర్థి గువ్వల బాలరాజు సమక్షంలో టీఆర్ఎస్‌లో చేరారు. కరీంనగర్‌లో 130 మంది అభ్యర్థి గంగుల కమలాకర్ సమక్షంలో, తిమ్మాపూర్ మండలంలో కాంగ్రెస్, టీడీపీ, బీజేపీలకు చెందిన 200 మంది, సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండలంలో 20 మంది బీజేపీ కార్యకర్తలు మానకొండూర్ అభ్యర్థి రసమయి బాలకిషన్, ఐడీసీ చైర్మన్ ఈద శంకర్‌రెడ్డి సమక్షంలో గులాబీ గూటికి చేరారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టేకులపల్లి మండలం రామచంద్రపేటలో 100 మంది యువకులు ఇల్లెందు అభ్యర్థి కోరం కనకయ్య సమక్షంలో



నిజామాబాద్ జిల్లా వర్ని సీసీడీలో మంత్రి పోచారం సమక్షంలో టీఆర్ఎస్‌లో చేరిన రుద్రూర్ కాంగ్రెస్ నాయకులు



టీఆర్ఎస్‌లో చేరిన ముస్లింలకు కండువా వేస్తున్న బాల్కొండ అభ్యర్థి వేముల ప్రశాంత్‌రెడ్డి. చిత్రంలో మాజీ స్పీకర్ సురేశ్‌రెడ్డి



పాలకుర్తి ఎమ్మెల్యే అభ్యర్థి ఎర్రబెల్లి సమక్షంలో టీఆర్ఎస్‌లో చేరిన పెద్ద వంగర మండలం పోచంపల్లి కాంగ్రెస్ కార్యకర్తలు



సిద్దిపేటలో టీఆర్ఎస్‌లో చేరిన ఏఐటీయూసీకి చెందిన హమాలీ, పెయింటర్స్‌తో మంత్రి హరీశ్‌రావు

## వారి మనసులు గులాబీ జెండా కిందనే..

**సిద్దిపేట, నమస్తే తెలంగాణ:** ఏఐటీయూసీ నాయకులు, కార్మికులు ఇన్ని రోజులు ఎర్రజెండా కింద ఉన్నా వారి మనసులు గులాబీ జెండా కిందనే ఉండేవని మంత్రి హరీశ్‌రావు అన్నారు. చంద్రబాబు వద్ద తెలంగాణ ఆత్మగౌరవాన్ని తాకట్టు పెట్టడం ఇష్టం లేక కార్మికులంతా జెర్ర జెండా వదిలి గులాబీ జెండా కప్పుకొన్నారన్నారు. శనివారం సిద్దిపేటలో ఏఐటీయూసీకి చెందిన సివిల్ సప్లయీస్ హమాలీ, రైస్‌మిల్లర్స్ అండ్ పారాబాయిల్డ్, దాల్‌మిల్, కలర్ పెయింటర్ వర్కర్స్‌తోపాటు ఏఐటీయూసీ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు లక్ష్మణ్, పయ్యావుల రాజయ్య, హఫీజ్ ఆధ్వర్యంలో ఉమ్మడి జిల్లాలోని 16 మండలాలకు చెందిన ఏఐటీయూసీ కార్యవర్గ సభ్యులు సుమారు 2 వేల మంది ఏఐటీయూసీ కార్యకర్తలు, హమాలీ కార్మికులు మంత్రి హరీశ్‌రావు సమక్షంలో టీఆర్ఎస్‌కేవీలో చేరారు. వీరేగాక ఇతర పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు, యువకులు దాదాపు 350 మంది మంత్రి సమక్షంలో టీఆర్ఎస్‌లో చేరారు.